


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

10 డిసెంబర్ 2025 పేజీలు : 08 బుధవారం




## సర్వేపల్లిలో గుడులు, బడులకూ
# భద్రత కరువు
### మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపణ

పొదలకూరు, మేజర్‌న్యూస్ :

కూటమి పాలనలో సర్వేపల్లి నియోజకవర్గంలో చివరకు గుడులు, బడులకు కూడా భద్రత కరువైందని మాజీ మంత్రి, వైసిపి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. పొదలకూరు రామ్‌నగర్ గేట్ సెంటర్‌లో వివాదాస్పద స్థలంగా మారిన ప్రజా ప్రయోజనాల స్థలాన్ని మంగళవారం ఆయన స్థానికులతో కలిసి పరిశీలించారు. ఆ స్థలంలో నిర్మాణంలో ఉన్న వినాయక స్వామి ఆలయ ప్రహరీ గోడను పెసల రాము అనే వ్యక్తి సోమవారం జెసిబి తో కూల్చివేయడంతో కాకాణి పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.



ఈ సందర్భంగా కాకాణి మీడియాతో మాట్లాడుతూ.. పబ్లిక్ పర్పస్ స్థలంలో గుడి నిర్మించాలని స్థానికులు భావిస్తే, ఓ వ్యక్తి తనదంటూ పాత తేదీలలో ఒక కాగితం పట్టుకొచ్చి కబ్జా చేసేందుకు ప్రయత్నించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సర్వేపల్లిలో అక్రమార్కులకు సోమిరెడ్డి అండగా ఉండటంతో ఈ దుస్థితి దాపురించిందన్నారు. రాంనగర్ సెంటర్లోని పబ్లిక్ పర్పస్ స్థలం విషయమై శాంతిభద్రతలకు విఘాథం కలిగితే.. అందుకు పోలీసులే బాధ్యత వహించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతం, ఈ స్థలం పట్ల అవగాహన లేని సోమిరెడ్డి అక్రమణదారులకు వంత పాడితే ఇంతకంటే దౌర్భాగ్యమైన పరిస్థితులు మరొకటి ఉండవని తెలిపారు. ప్రభుత్వ భూములతో పాటు చివరకు గుడులు, బడులు, దేవాలయ భూములు కూడా అన్యాక్రాంతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పబ్లిక్ పర్పస్ స్థలంలో స్థానికులు దేవాలయం నిర్మించుకుంటుంటే పోలీసులు వారిని తీసుకెళ్లి కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఎవరెన్ని కుట్రలకు పాల్పడిన వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పబ్లిక్ పర్పస్ స్థలాన్ని స్థానికుల అభీష్టం మేరకు ప్రజా అవసరాల కోసం ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. చివరకు పాఠశాల స్థలం కబ్జాకు గురైతే.. మొక్కుబడి కేసులు పెట్టి చేతులు దులుపుకున్నారే

-మిగతా 2లో

## ఏపీలో డీప్ సీ ఫిషింగ్ అభివృద్ధికి కేంద్రం
# తీసుకుంటున్న చర్యలేంటి ?
### లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలు



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

దేశవ్యాప్తంగా.. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ తీరం వెంబడి డీప్ సీ ఫిషింగ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏంటి ? అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం లోక్‌సభలో ఈ మేరకు పలు అంశాలను ఆరా తీశారు. డీప్ సీ ఫిషింగ్‌కు ఉపయోగిస్తున్న పడవల సంఖ్య ఎంత ? అని అన్నారు. వీటి సంఖ్యను పెంచడానికి తీసుకుంటున్న చర్యలు, డీప్ సీ ఫిషింగ్ అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల వివరాలపై ఆరా తీశారు. గత ఐదేళ్లలో ఆంధ్ర ప్రదేశ్‌లో పథకాల అమలుకు కేటాయించిన నిధుల వివరాలు, లబ్ధిదారుల సంఖ్య, డీప్ సీ ఫిషింగ్ ఓడల వాడకంపై అవగాహన వంటి అంశాలపై ఆరా తీశారు. దాంతో పాటు ఒడిశాలోని భద్రక్, బాలసోర్ జిల్లాల్లో సహకార నేతృత్వంలో డీప్ సీ ఫిషింగ్, ఫిష్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ మద్దతు, సముద్ర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఉన్న ప్రతిపాదనలపై వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ సహాయ మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్ సమాధానం ఇచ్చారు. ఇండియన్ ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్ (ఈఈజెడ్)లో మత్స్య వనరుల పొటెన్షియల్ దిగుబడిని ధృవీకరించడానికి ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ అంచనా మేరకు.. ఈఈజెడ్ యొక్క పొటెన్షియల్ దిగుబడి 53.1 లక్షల టన్నులు ఉందన్నారు. దీనిలో

-మిగతా 2లో

## నేరాల నిర్మూలనకు..
# కఠిన చర్యలు తప్పనిసరి
### పోలీస్ సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యం - జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లు సందర్శించిన ఐజీ

నెల్లూరు అర్బన్/క్రైమ్ మేజర్‌న్యూస్ :



జిల్లాలోని పొదలకూరు, రాపూర్, నెల్లూరు రూరల్, వేదాయపాలెం పోలీస్ స్టేషన్లను గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి జిల్లా ఎస్పీ అజితా వేజెండ్లతోపాటు కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఐజి పోలీస్ స్టేషన్ల మ్యాప్‌లను పరిశీలిస్తూ.. స్టేషన్స్ పరిధిలో ఉన్న పరిస్థితులు నేర ప్రాంతాలపై ఆరా తీశారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్‌లో ఉన్న పెండింగ్ కేసులు, క్రైమ్ రికార్డులు ఐజీ పరిశీలించారు. జిల్లాలో నేరాల నిర్మూలన శాంతిభద్రతల పరిరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో ఆయన స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుదారుని మర్యాదపూర్వకంగా పలకరించి వారి సమస్యలను ఓపిగ్గా విని పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న

-మిగతా 2లో

## ఖాళీ స్థలాల్లో హెచ్చరిక బోర్డులు
# ఏర్పాటు చేయండి
### కమిషనర్ వైఓ నందన్



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా రెవిన్యూ సిబ్బందితో కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సచివాలయ పరిధిలో కొత్తగా నిర్మించిన భవనములు, అదనంగా నిర్మించిన అంతస్తులు, అపార్ట్‌మెంట్లు, భవనం యొక్క వినియోగంలో మార్పులు, ఖాళీ స్థలం పన్నులు గుర్తించి టాక్స్ పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. రెవిన్యూ ఆఫీసర్లు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు ప్రతిరోజు సచివాలయ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించి, అవి అమలయ్యేటట్లు పర్యవేక్షించాలని సూచించారు. ఈనెల 13న జరగబోవు నేషనల్ లోక్ అదాలత్‌కు రెవెన్యూ సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండి నోటీసులు జారీ చేసిన బకాయిదారులు భవన యజమానులం దరూ హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని, గతంలో నోటీసులు జారీ చేసి ఇంకను చెల్లించని బకాయిదారులపై తదుపరి చర్యలు

-మిగతా 2లో

# త్వరలో ఖాళీ స్థలాల్లో మౌలిక వసతులు కల్పన

- గుంటూరు రేంజ్ సర్వశ్రేష్ఠ త్రిపాఠీ
- పోలీసు-ప్రజల మధ్య మంచి సంబంధాలు
- ఎస్పీతో కలిసి రాపూరు పోలీస్ స్టేషన్లో తనిఖీ
- స్థానిక ప్రజలతో మాట్లాడిన ఐజి త్రిపాఠీ
- రికార్డుల పరిశీలన సంతృప్తి వ్యక్తం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** గుంటూరు రేంజి సర్వశ్రేష్ఠ త్రిపాఠీ మంగళవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత్ వేండ్లతో కలిసి రాపూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన స్టేషన్లోని పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఐజీ సర్వ శ్రేష్టి త్రిపాఠి మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో చిన్న చిన్న ల్యాండ్ సంబంధించిన సమస్యలు తప్ప మరి ఏమి వివాదాలు లేవని జనరల్ ఇన్స్పెక్షన్ లో భాగంగా రాపూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈ పోలీస్ స్టేషన్లో క్రైమ్ రేషియో కూడా చాలా తక్కువగా ఉందని, ప్రజలతో తాను స్వయంగా మాట్లాడి నప్పుడు ఎటువంటి సమస్యలు లేవని పోలీసు ప్రజలకు మధ్య మంచి స్నేహ సంబంధాలు కొనసాగు తున్నాయని స్వయంగా ప్రజలు చెప్పడం సంతోషంగా ఉందని గుంటూరు రేంజి సర్వ శ్రేష్ట త్రిఫాఠీ పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న వెంటనే పోలీసులను సంప్రదించి పరిష్కరించు కోవాలని సర్వ శ్రేష్ట త్రిఫాఠీ సూచించారు. గుంటూరు రేంజ్ పరిధిలో చాలా పోలీసు డిపార్టుమెంటుకు సంబంధించిన స్థలాలు ఖాళీగా ఉన్నాయని త్వరలో వాటికి అవసరమైన మౌలిక వస్తువులు కల్పించి ఉపయోగంలోకి తీసుకురావడం జరుగుతుందని ఈ సందర్భంగా ఓ మీడియా ప్రతినిధి అడిగినా ప్రశ్నకు ఐజి సమాధానం చెప్పారు. సాధారణ తనిఖీ కోసం రాపూరు పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన గుంటూరు రేంజి ఐజి సర్వ శ్రేష్ఠి త్రిఫాఠీ, నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత్ వేండ్ల తదితరులకు జిల్లా, డివిజనల్, సర్కిల్ పోలీస్, ఉన్నతాధికారులకు, ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్, రాపూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ సత్య నారాయణ, ఎస్ఐ వెంకట రాజేష్, స్టేషన్ సిబ్బంది తదితరులు ఆత్మీయ ఘనస్వాగతం పలికారు. ఐజీ స్థాయి అధికారి పోలీసు-ప్రజల మధ్య ఉన్న సంబంధాలపై స్వయంగా మాట్లాడడం చాలా సంతోషంగా ఉందని స్థానికులు ప్రజలు వ్యాఖ్యానించారు. ఒక ఉన్నత స్థాయి అధికారి ప్రజల మధ్యకు వచ్చి సమస్యలు అడిగి తెలుసుకుని పోలీసు వ్యవస్థ ఎలా పనిచేస్తుంది అని అడగడం చాలా మంచి పద్ధతి అని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఏపీలో 638 పారిశ్రామిక పార్కులు



లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర మంత్రి సమాధానం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామిక పార్కుల పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటో తెలియజేయాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ కోరారు. మంగళవారం లోక్‌సభలో ఈ మేరకు పారిశ్రామిక పార్కుల అంశంపై వివరాలు ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రతిపాదించబడిన, నిర్మాణంలో ఉన్న, అలాగే పనిచేస్తున్న పారిశ్రామిక పార్కుల వివరాలు కోరారు. గత ఐదేళ్లలో పారిశ్రామిక పార్కులలో తయారు చేయబడిన ఉత్పత్తుల విలువ ఎంతని ప్రశ్నించారు. నిర్దిష్ట ఉత్పత్తుల తయారీ కోసం ప్రభుత్వం కేటాయించిన పారిశ్రామిక పార్కుల వివరాలు ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇచ్చారు. పరిశ్రమలు అనేవి రాష్ట్రానికి సంబంధించిన అంశమని, వివిధ ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం.. పరిశ్రము, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం, ఇతర కేంద్ర మంత్రిత్వ శాఖలు తగిన విధానపరమైన మద్దతు అందిస్తుందని చెప్పారు. ఇండియా ఇండస్ట్రియల్ ల్యాండ్ బ్యాంక్ పోర్టల్ ద్వారా పారిశ్రామిక పార్కులకు సంబంధించిన సమాచారాన్ని సంగ్రహించడానికి డీపీఐఐటీ ఒక కేంద్రీకృత వ్యవస్థను నిర్మించిందని, దీనిలో సంబంధిత రాష్ట్రాలు క్రమం తప్పకుండా వివరాలను అప్‌డేట్ చేస్తాయన్నారు. రాష్ట్రాలవారీగా పారిశ్రామిక పార్కులు, వివిధ రంగాల వారీ వివరాలు https://indiaindustriallandbank.gov.in/explore Park Reportలో అందుబాటులో ఉన్నాయన్నారు. దేశ వ్యాప్తంగా 4597 పారిశ్రామిక పార్కులు ఉండగా.. ఆంధ్రప్రదేశ్‌లో 638 పార్కులు ఉన్నాయన్నారు. తమిళనాడు (విరుధ్‌నగర్), తెలంగాణ (వరంగల్), గుజరాత్ (నవసరి), కర్ణాటక (కలబురగి), మధ్యప్రదేశ్ (ధార్), ఉత్తరప్రదేశ్ (లక్నో) మరియు మహారాష్ట్ర (అమరావతి)లలో 7 ప్రదేశాలలో పీఎం మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ రీజియన్ అండ్ అప్పారెల్ (పీఎం మిత్ర) పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.4445 కోట్ల వ్యయం చేస్తోందని పేర్కొన్నారు.

## నేరాల నిర్మూలనకు కఠిన చర్యలు తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్స్, ల్యాండ్ గ్రాబర్స్‌పై నిరంతరం నిఘా ఉంచాలని, వారి కదలికలపై ఇంటలిజెన్స్ సేకరించి లా అండ్ ఆర్డర్‌కు హాని కలిగించే ప్రయత్నాలు ఉంటే వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. అంతేకాకుండా గాంజా సేవించే వారు, అమ్మే వారిపై కఠినంగా కేసులు నమోదు చేసి నెట్వర్క్‌ను పూర్తిగా డిస్మాండిల్ చేయాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్లాక్ స్పాట్‌లను గుర్తించి రోడ్డు భద్రత నియమాలు గురించి వాహనదారులతో పాటు పట్టణ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. పెండింగ్‌లో




ఉన్న కేసులను ప్రాధాన్యత క్రమంలో తీసుకొని త్వరితగతిన పూర్తిచేయాలని, ముఖ్యంగా గ్రేవ్ క్రైమ్స్, ప్రాపర్టీ అఫెన్స్ కేసులపై వేగవంతంగా విచారణ జరపాలని సూచించారు. అంతేకాకుండా దొంగతనం కేసుల్లో కోల్పోయిన సొత్తును త్వరగా రికవరీ చేసి బాధితులకు తిరిగి అందించాలని, రికవరీ రేటు పెరగాలని, దొంగల గ్యాంగ్స్‌పై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలను, వ్యాపారులను, సెలబ్రిటీలను బ్లాక్ మెయిల్ చేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టి తగు చర్యలు తీసుకో వాలన్నారు. చివరిగా పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క యోగక్షేమమును అడిగి వారు ఏమైనా సమస్యలు ఉన్నాయని వారి యొక్క గ్రీవెన్స్‌ను అడిగి వెంటనే పరిష్కరించేలా ఆదేశించి పోలీస్ సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యమని ఈ సందర్భంగా ఐజి తెలిపారు. ఈ తనిఖీల్లో ఆయా స్టేషన్ల సంబంధిత సీఐ, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీలో డీప్ సీ ఫిషింగ్ అభివృద్ధికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి ?

(మొదటి పేజీ తరువాయి)

డీప్ సీ ఫిషింగ్ వనరుల పొటెన్షియల్ దిగుబడి (500 మీటర్ల లోతు జోన్ దాటి) 2.31 లక్షల టన్నులన్నారు. ప్రస్తుతం, భారతదేశం డీప్ సీ ఫిషింగ్ వనరులతో సహా 44.95 లక్షల టన్నుల (2023-24) సముద్ర మత్స్య వనరులను ఉపయోగించుకుంటోందని చెప్పారు. ఇది ఈఈజెడ్‌లోని వనరుల పొటెన్షియల్ దిగుబడి కంటే తక్కువగా ఉందన్నారు. జాతీయ సముద్ర మత్స్యకార విధానం, 2017 ఇతర అంశాలతో పాటు, సాంప్రదాయ మత్స్యకారులు లోతైన సముద్ర చేపల వేటను చేపట్టడానికి మత్స్యకారుల సహకార సంఘాలు/స్వయం సహాయక బృందాల ద్వారా దేశీయ లోతైన సముద్ర చేపల వేట నౌకలను ప్రవేశపెట్టడానికి, ఆన్-బోర్డ్ శిక్షణ, మార్కెట్లు, ఎగుమతులకు అనుసంధానాలకు కొత్త పథకాలను ప్రవేశపెట్టాలని భావిస్తోందని చెప్పారు. భారత ఈఈజెడ్, హై సీస్‌లోని డీప్-సీ ఫిషరీస్ వనరులను ఉపయోగించుకునే అవకాశాన్ని కల్పించేందుకు ఒక ఉప-భాగాన్ని ప్రవేశపెట్టింది. 'ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన' కింద జనరల్ కేటగిరీకి 40శాతం సబ్సిడీ, ఎస్సీ/ఎస్టీ/మహిళా లబ్ధిదారులకు 60 శాతం సబ్సిడీ చొప్పున సాంప్రదాయ మత్స్యకారులకు ఆర్థిక సహాయం కొనసాగించబడుతుందన్నారు. బ్లూ రివల్యూషన్, పీఎంఎంఎస్‌వై, ఎఫ్ఐడీఎఫ్ పథకాల కింద, సాంప్రదాయ మత్స్యకారులు 1243 డీప్ సీ ఫిషరీస్ వెజల్స్ కొనుగోలు చేయడానికి, ఎగుమతి సామర్థ్యం కోసం ఇప్పటికే ఉన్న 1330 ఫిషింగ్ ఓడలను అప్‌గ్రేడ్ చేయడానికి రూ.895.9 కోట్ల విలువైన ప్రాజెక్టులు మంజూరు చేయబడ్డాయన్నారు.

## ఖాళీ స్థలాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి



(మొదటి పేజీ తరువాయి)

చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవిన్యూ బకాయిలు, ఖాళీ స్థలం పన్నుల వసూళ్లకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వీస్ రిక్వెస్టు, ఐజిఆర్ఎస్ అప్లికేషన్లు నిర్దేశించిన గడువు లోపల పరిశీలించి అనుమతుల కోసం తదుపరి అధికారులకు పంపించాలని ఆదేశించారు. ప్రతి పరిపాలనా కార్యదర్శి ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 వరకు రెవెన్యూ వసూళ్లపై శ్రద్ధ వహించాలని, ఇప్పటివరకు ఖాళీ స్థలం పన్ను విధించని ఖాళీ స్థలాలను గుర్తించి హెచ్చరిక బోర్డులను ఉంచాలని ఈ సందర్భంగా కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టీపీఆర్ఓ వాసు బాబు, రెవిన్యూ ఆఫీసర్లు శ్రీనివాసులు, సమద్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో గుడులు, బడులకూ భద్రత కరువు..



(మొదటి పేజీ తరువాయి)

తప్ప ఆ స్థలాన్ని తిరిగి పాఠశాలకు అప్పజెప్పలేదన్నారు. గుడి, బడి స్థలాలను కాపాడుకోవడంలో అడ్డొచ్చేవారిని ఎదిరించే వారికి పార్టీలకతీతంగా అండగా ఉంటామని, ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మారు వెంకట్రామిరెడ్డి, చాట్ల కోటేశ్వర రావు, చీమకుర్తి రాజగోపాల్, ఆదూరు వెంకటసుబ్బయ్య, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, దేవరం విజయమ్మ, దేవరం అమర్నాథ్, మద్దిరెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల కార్యక్రమం విజయవంతం

**కావలి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజ్ లను ప్రవేట్ పరం చేసేందుకు సన్నహాలు చేస్తున్నట్లు తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీల ప్రైవేటీకలను వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రతి నియోజక వర్గంలో నిర్వహించి వాటిని రాష్ట్రపతికి పంపేందుకు సిద్ధమయ్యారు. కావలి నియోజకవర్గంలో రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కోటి కొంతకాల సేకరణకు ప్రజల నుంచి మంచి స్పందన, మద్దతుతో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది. అనంతరం కావలి వైసిపి నాయకులు మంగళవారం వైసీపీ కార్యాలయంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదలకు వైద్యం, విద్యార్థులకు వైద్య విద్య అందించాలనే మహెూన్నత సంకల్పంతో గత వైయస్సార్సీపి ప్రభుత్వం ఈ మెడికల్ కాలేజీలను ఏర్పాటు




చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారని, వాటిలో ఏడు కళాశాలలో పూర్తికాగా మిగిలిన నిర్మాణ దశలో ఉన్నాయని ఈ ప్రభుత్వ వైద్య కళాశాలలో పూర్తి అయితే ఆ ప్రాంతంలో వైద్యంతోపాటు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని, అయితే కూటమి ప్రభుత్వం వీటిని విధానంలో ప్రైవేటీకరణ చేసి తమ వాళ్లకు దోచి పెట్టాలని చూస్తుందని వారు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డికి ఈ సంతకాల సేకరణ పంపే కార్యక్రమం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి గ్రామీణ, పట్టణ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన వారిని సత్కరించిన జేవీవీ



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నూతనంగా ఐఎంఏకి ఎన్నికైన అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారులైన ఆర్థోపెటిక్ వైద్య నిపుణులు డాక్టర్. మంచి కంటి రామస్వామి, డాక్టర్ బి.ప్రవీణ్ కుమార్, అనస్తిషియన్ డాక్టర్ ఈ.వెంకటేష్ వారిని మంగళవారం జేవీవీ కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా, ఆత్మీయంగా కలుసుకొని దృశ్యాలువ పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం జేవీవీ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. సామాజికస్పృహ, దాతృత్వవ, సేవా తత్పురుడైనటువంటి డాక్టర్లను సన్మానించడం గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు. కావలి పట్టణంలో ఐఎంఏ వారు ప్రతి సంవత్సరం కావలి పాతఊర్లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల వల్ల జరుపుప్తంగా పీస్ పోటీలు నిర్వహిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా సామాజిక కార్యక్రమాల్లో ముందు ఉండడం కావలి పట్టణం చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా వారి వైద్య వృత్తిలోనే గాక సామాజిక సేవలో ముందుంటారని వారి వారి పదవులకు వన్నెతెస్తారని అందరి ఆదర అభిమానాలు చూడగుంటారని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షులు తోటా వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, కోశాధికారిటి సుబ్బరామ శర్మ జిల్లా ఉపాధ్యక్షులు పాపిశెట్టి జానకిరామ్ పట్టణ ఉపాధ్యక్షులు ఎస్కే కాదరభాష సి.కన్నయ్య, సహాయ కార్యదర్శి శారద, గుణకాల శివయ్య, రాయపాటి దిలీప్ కుమార్, మురళీకృష్ణ, వెంకటరమణయ్య, మొగిలి శెట్టి జమున, ఎస్కే జమీర్, ప్రసాదరావు, ఎం.మాలకొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ క్లినిక్ నిధుల దుర్వినియోగంపై విచారణ చేసి

# తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మల్లికార్జునపురం గ్రామంలో నిర్మించాల్సిన విలేజ్ హెల్త్ క్లినిక్ నిధుల దుర్వినియోగంపై స్థానికులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వకాలంలో ఈ క్లినిక్ నిర్మాణానికి సుమారు రూ.36 లక్షలు శాంక్షన్ అయ్యాయని గ్రామస్థులు తెలిపారు. గ్రామస్తుల ఆరోపణల ప్రకారం, నిర్మాణం బేస్మెంట్ వరకు మాత్రమే పూర్తయింది. కొన్ని పిల్లర్లు మాత్రమే నిలిచాయి. కానీ శాంక్షన్ అయిన నిధులు పూర్తిగా ఖాళీ చేసినట్టు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, ఈ పనులను గత ప్రభుత్వ వ్యవహరించిన పాలనలో స్థానిక నాయకుడిగా వ్యవహరించిన వ్యక్తి ఆధ్వర్యంలో చేపట్టారని, నిధుల వినియోగంలో గందరగోళం చోటుచేసుకున్నట్లు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. అయితే, ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు సంబంధిత అధికారులు నుండి స్పష్టమైన స్పందన రాలేదు. గ్రామస్తులు ప్రభుత్వ అధికారులను కోరుతూ ఇలాచెప్పారు. ఈ భవనం



అసలు ఏ ప్రాజెక్ట్ కింద వచ్చింది? పని ఎందుకు నిలిచిపోయింది? నిధులు ఎంత ఖర్చయ్యాయి? ఇంకా ఎంత మిగిలి ఉంది? అన్న విషయాలను పూర్తిగా పరిశీలించాలని వారు డిమాండ్ చేశారు. తప్పు జరిగినట్లయితే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా కోరుతున్నారు. అలాగే ఈ విషయాన్ని సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేకంగా పరిశీలించి, ఏవైనా అక్రమాలు వెలుగులోకి వస్తే సంబంధితులపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విన్నవించారు. 'ప్రభుత్వం నిధులు గ్రామ అభివృద్ధికి రావాలి కానీ వ్యక్తిగత లాభాలకు కాదు. విచారణ జరిపి, నిధులు ఎక్కడ, ఎలా ఖర్చయ్యాయో ప్రజల ముందు ఉంచాలి' అని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు.

## పన్నులు చెల్లించండి.. అభివృద్ధికి సహకరించండి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఇంటి, కొళాయి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని డిప్యూటీ ఎంపీడీఓ మోహన్రావు పేర్కొన్నారు. మంగళవారం పంచాయతీ సిబ్బందితో కలిసి పట్టణంలోని పన్ను బకాయి ఉన్న ఇళ్లకు వెళ్లి యజమానులతో చర్చించి పన్నులు చెల్లించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీలో రూ.19లక్షల వరకు పన్ను బకాయిలు ఉన్నాయన్నారు. బకాయిదారులు నిర్ణీత సవ యంలో పన్నులు చెల్లించాలని యజమానులకు సూచించినట్లు తెలిపారు ఒకట్రెండు రోజుల్లో పన్ను బకాయిలు చెల్లించకపోతే కొళాయి కనెక్షన్లు నిలుపుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్ కరీముల్లా, డీఈవో బాబు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవి ప్రాంతంలో బుడ్డీ డ్రైయిన్ కాలువ వెంబడి ముత్తుకూరు సాగునీటి కాలువ నందు మంగళవారం గుర్తుతెలియని పురుషుడు మృత దేహం లభ్యమయింది. ఈ విషయాన్ని స్థానిక ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి మీడియాకు తెలియజేశారు. ఐదు రోజుల క్రితం నీటిలో పడిపోయి మరణించి ఉంటాడని అనుమానిస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు మృతదేహాన్ని కాలువ నుంచి బయటికి తీశారు. చనిపోయిన వ్యక్తిని ఎవరైనా గుర్తించిన ఎడల పోలీస్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ముత్తుకూరు ఎస్ఐ తెలిపారు. పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## వీఎస్‌యూ వంటశాలకు వంట పాత్రల పంపిణీ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు మరింత నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించేందుకు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వంటశాలను ఆధునీకరిస్తూ కొత్త వంట పాత్రలను ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మంగళవారం అందజేశారు. వంటశాల శుభ్రత, భద్రత, నిర్వహణ ప్రమాణాలను మెరుగుపరచడం ఈ చర్య వెనుక ఉద్దేశం. క్యాంపస్‌లో జరిగిన కార్యక్రమంలో స్టెయిన్‌లెస్ స్టీల్ పెద్ద పాత్రలు, రైస్ కుక్కర్లు, దినుసుల పాత్రలు, నిల్వ డబ్బాలు, వడ్డన పాత్రలు, శుభ్రపరిచే పరికరాలు వంటి అవసరమైన సామగ్రిని వంటశాల సిబ్బందికి ఆయన చేతుల మీదుగా అందించారు. విద్యార్థుల సంక్షేమం విశ్వవిద్యాలయం మొదటి ప్రాధాన్యత అని ఉపకులపతి పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అవసరాన్ని బట్టి భోజనశాల పరికరాలను మరింతగా నవీకరించే చర్యలు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, హాస్టల్ వార్డెన్స్ డాక్టర్ ఎం.త్యాగరాజు, డాక్టర్ కోట నీలమణి కంట, డాక్టర్ ఉదయ శంకర్ అల్లం, డాక్టర్ పి.త్రివేణి, డాక్టర్ శ్రీకన్య రావు, మెస్ ఇన్‌ఛార్జ్‌లు, వంటశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పిడతాపోలూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పిడతా పోలూరు గ్రామపంచాయతీలో మంగళ వారం వ్యవసాయ శాఖ అధికారులు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు కొన్ని విషయాలు తెలియ జేశారు. వ్యవసాయంలో శాస్త్రవేత్తలు సలహాలు చాలా అవసరమని వ్యవసాయ శాఖ అధికారులు అదే విధంగా శాస్త్రవేత్తలు తెలియజేశారు. వరి పరిశోదన శాస్త్రవేత్త డాక్టర్ వినీత, జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ దేవసేనమ్మ, ఏఓ గీత కుమారి, మండల వ్యవసాయాధికారిణి జ్యోత్స్న రాణి హాజరై దిత్వా తుఫాను కారణంగా దెబ్బతిన్న వరి నారుమళ్లు, వరి పొలాలను, వేరుశెనగ పొలా లను సందర్శించారు. రైతుసేవా కేంద్రంలో రైతు లతో సమావేశం నిర్వహించారు. రైతులతో మాట్లాడుతూ.. వరి ప్రధాన పొలంలో నిల్వ ఉన్న నీటిని తొలగించి వెంటనే కుళ్ళు తెగులు నివార ణకు భావిస్టిన్ 1గ్రాము మందును లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. 20 కేజీల యూరి




యా, 10కేజీల పొటాష్ ఎరువులను పైపాటుగా చల్లుకోవలసి ఉంటుందన్నారు. ఆకు ముడత వచ్చే ఉన్నందున క్లోరిపైరిఫాస్, ఫ్లూబెండ మైడ్ అనే మందును పిచికారీ చేయాలని రైతులకు శాస్త్రవేత్తలతోపాటు వ్యవసాయ శాఖ అధికారులు తెలియజేశారు. ముంపుకు గురైన వేరుశెనగ పొలాలల్లో నీటిని తొలగించిన వెంటనే కార్బెం డిజం లేదా మాంకోజెబ్ మందును పిచికారీ చేయాలని సమగ్రంగా చెప్పారు. వేరుశనగ పంటలో ఇనుపదాతు లోపం వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నందున నివారణకు ఫెర్రస్ సెల్ఫేట్ 5 గ్రాములు, నిమ్మ ఉప్పును కలిపి పిచికారీ చేయాలని సూచన చేశారు. కార్యక్రమంలో సహా యకులు శ్రీనివాసులుతో రైతులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ చికిత్సలో మెడికల్ ఆంకాలజీ సమగ్ర విధానం

## డాక్టర్ మౌనిక రెడ్డి మెడికవర్ హాస్పిటల్స్ వైద్యురాలు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** మెడికల్ ఆంకాలజీ అనేది క్యాన్సర్ చికిత్సలో ప్రత్యేకత కలిగిన వైద్య విభాగం అని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యురాలు డాక్టర్ మౌనికరెడ్డి తెలిపారు. ఇది క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స, నివారణపై దృష్టి సారి స్తుంది అని, ప్రధానంగా కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ, హార్మోన్ థెరపీ వంటి మందుల ఆధారిత చికిత్సా విధానాలను ఉపయో గిస్తుందన్నారు. ఒక మెడికల్ ఆంకాలజిస్ట్ క్యాన్సర్ రోగుల చికిత్సా ప్రణాళికను రూపొందిం చడంలో కీలక పాత్ర పోషిస్తారు అని వారు క్యాన్సర్ నిర్ధారణ ఇంకా దశను గుర్తించడం జరుగుతుంది అన్నారు. రోగి యొక్క క్యాన్సర్ రకం, దశ, సాధారణ ఆరోగ్యం మరియు వ్యక్తి గత అవసరాల ఆధారంగా సరైన చికిత్సా విధా నాన్ని సిఫార్సు చేయడం జరుగుతుంది అన్నారు. కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ, హార్మోన్ థెరపీ వంటి మందుల ఆధారిత చికిత్స లను నిర్వహించడం, శస్త్రచికిత్స లేదా రేడి యేషన్ థెరపీ వంటి ఇతర చికిత్సా నిపుణులతో కలిసి రోగికి సమగ్ర చికిత్సను అందించడం ఈ ప్రత్యేకత అన్నారు. కీమోథెరపీ, ఇది క్యాన్సర్ కణాలను చంపడానికి లేదా వాటి పెరుగుదలను ఆపడానికి శక్తివంతమైన మందులను ఉపయో గించే చికిత్స అన్నారు. కీమోథెరపీ క్యాన్సర్ కణాలతోపాటు కొన్ని ఆరోగ్యకరమైన కణాలను కూడా ప్రభావితం చేస్తుంది, దీనివల్ల వికారం, వాంతులు, జుట్టు రాలడం, అలసట, రక్తకణాల సంఖ్య తగ్గడం వంటి దుష్ప్రభావాలు కలుగు తాయి. అయితే, ఈ దుష్ప్రభావాలను తగ్గించడా నికి ఇప్పుడు సమర్ధవంతమైన మందులు అందు బాటులో ఉన్నాయన్నారు. టార్గెటెడ్ థెరపీ, ఈ చికిత్స క్యాన్సర్ కణాలలో ప్రత్యేకమైన అణువు లను (మ్యుటేషన్లు) లక్ష్యంగా చేసుకుంటుంది. ఇది ఆరోగ్యకరమైన కణాలపై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది కాబట్టి కీమోథెరపీ కంటే తక్కువ దుష్ప్రభావాలను కలిగి ఉంటుంది.

**ఇమ్యునోథెరపీ (రోగనిరోధక శక్తి ఆధారిత చికిత్స):** ఈ విధానం రోగి యొక్క స్వంత రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, క్యాన్సర్ కణాలను గుర్తించి, నాశనం చేయడానికి సహా యపడుతుంది అన్నారు. భారతదేశంలో మెడికల్ ఆంకాలజీ రంగం గణనీయమైన పురోగతిని సాధి స్తోంది అని, అత్యాధునిక చికిత్సా విధానాలు, అధునాతన మందులు ఇంకా సుశిక్షితులైన వైద్య నిపుణులు అందుబాటులోకి వస్తున్నారన్నారు.



పరిశోధన, అభివృద్ధిలో పెట్టుబడులు పెరగడం వల్ల, కొత్త చికిత్సలు, వ్యక్తిగత వైద్యం (పర్సనలైజ్డ్ మెడిసిన్) వైపు దృష్టి సారించడం జరుగుతోందని ఏఐ (కృత్రిమ మేధస్సు) వంటి సాంకేతికతలు కూడా క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స ప్రణాళికలో సహాయ పడుతున్నాయన్నారు. క్యాన్సర్ నిర్ధారణ అయినప్పుడు, మెడికల్ ఆంకాలజిస్ట్ సూచనల మేరకు చికిత్స తీసుకోవడం, చికిత్స సమయంలో దుష్ప్రభావాలను సమర్ధవంతంగా ఎదుర్కోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం చాలా ముఖ్యం అని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యురాలు డాక్టర్ మౌనిక రెడ్డి తెలిపారు.

# కోటిసంతకాలసేకరణకు అనూహ్య ప్రజాస్పందన : మేకపాటి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు నిర్వహించిన కోటిసంతకాల సేకరణకు అనూహ్య ప్రజాస్పందన లభించిందని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో విజయవంతంగా సంత కాల సేకరణ జరిగిందని, సేకరించే కార్యక్రమంలో పాల్గొన్న తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ధన్యవాదాలని ఆయన పేర్కొ న్నారు. సేకరించిన సంతకాల ప్రతులను బుధవారం జిల్లాకేంద్రానికి పంపుతామని విక్రమ్‌రెడ్డి తెలిపారు. మెడికల్‌కాలేజీల ప్రవేటీకరణను నిరసిస్తూ వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజలనుండి సంతకాలను సేకరించామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేశామని ఆయన పేర్కొన్నారు. పేదలకు వైద్యం, విద్యార్థులకు వైద్యవిద్య అందించాలన్న మహోన్నత సంకల్పంతో గత వైసిపి ప్రభుత్వహయాంలో వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి 17మె డికల్ కాలేజిలను రాష్ట్రంలో ఏర్పాటుచేసేలా ప్రణాళికలు సిద్దంచేశారని, వాటిలో 7కళాశాలలు పూర్తికాగా మిగతావి నిర్మాణదశలో ఉన్నాయని విక్రమ్‌రెడ్డి వివరించారు. ఈప్రభుత్వ వైద్యకళాశాలలు పూర్తయితే ఆయా ప్రాంతాల్లో వైద్యంతోపాటు అన్నివిదాలుగా అభివృద్ధి జరుగతుందన్నారు. అయితే ప్రస్థుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఈ వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రవేటీకరణ చేసి తమ వాళ్ళకు దోచిపెట్టాలని చూస్తుందన్నారు. ప్రవేటీకరణ చేస్తే వైద్యవిద్యార్థులపై ఫీజులభారం పడుతుందని, పేదలకు వైద్యం అందుబాటులో ఉండబోదని, అన్నివిదాలుగా పేదలు నష్టపోతారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్‌కళాశాలల ప్రవేటీకరణను నిరసిస్తూ వైఎస్‌ఆర్‌సిపి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలనుండి పూర్తిస్థాయి మద్దతు లభించిందని, కోటిసంతకాల సేకరణ కార్యక్రమం ప్రతి నియోజకవర్గంలో విజయవంతమైందని ఆయన తెలిపారు. పార్టీ ఆదేశాలమేరకు బుధవారం (10వతేదీ) సంతకాల సేకరణ ప్రతులను ఆత్మకూరు నుండి జిల్లా పార్టీ కార్యాలయానికి ప్రత్యేక వాహనం ద్వారా పంపించే ఏర్పాట్లు చేశామని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో సంతకాలు సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నవారంతా 10వతేదీ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈనెల 15వ తేదీ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి సంతకాలసేకరణ ప్రతులను కేంద్ర కార్యాలయానికి పంపించే కార్యక్రమం జరుగుతుందని ఆయన వివరించారు. జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీకి ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలనుండి వైసిపి శ్రేణులు పెద్దఎత్తున హాజరుకావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విక్రమ్‌రెడ్డి కోరారు.

## ఔషధ తనిఖీ అధికారి కార్యాలయ ప్రారంభం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ట్రంక్ రోడ్ సెల్ఫీ పాయింట్ వెనుక వైపు ఉన్న ఔషధ తనిఖీ అధికారి నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే కావ్య ఔషధ నియంత్రణ అధికారులు స్థానిక వార్డు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆ ప్రదేశం అంతయు పండుగ వాతావరణాన్ని నెలకొంది కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. కావలి పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నకిలీ ముందు నియంత్రణకు, ఫార్మసీలపై పర్యవేక్షణ, మరింత బలపడేందుకు ఈ కార్యాలయం సహాయం అందిస్తుందని ప్రజల ఆరోగ్య, భద్రత తెలుగుదేశం ప్రభుత్వం ప్రదం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అధికారులు మాట్లాడుతూ.. నూతన కార్యాలయం ద్వారా ఔషధాల నాణ్యత నియంత్రణ ఫార్మసీల తనిఖీలు, లైసెన్సులు, ఫిర్యాదుల పరిష్కారం వేగంగా జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## జమ్ములపాళెంలో ఉచిత వైద్య శిబిరం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం జలదంకి మండలంలో జమ్మల పాలెం గ్రామంలో మంగళవారం స్వచ్ఛంద, స్వర్ణాంధ్ర వారం రోజులు పాటు జరిగే ఈ గ్రామంలో మంగళవారం నాలుగో రోజు గ్రామీణ ప్రాం తాల పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా జవహర్ భారతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.శామ్యూల్ రాజ్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, రామ్ సెంటర్ డైరెక్టర్ తాతిరెడ్డి, విశ్వోదయ సెంటర్ చైర్మన్ మనోహర్ రెడ్డి, జమ్ములపాలెం సర్పంచ్ బి.శ్రీ వేణి వారి సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ ఉమాచంద్, డాక్టర్ భాను ప్రకాష్ రోగులను పరీక్షించి వారికి కావాల్సిన మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారిని విశ్వోదయ రెక్టార్ వినయ్ కుమార్ రెడ్డి, జవహర్ భారతి కళాశాల కరస్పాండెంట్ వంశీ మోహన్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారిని ఘనంగా అభినందించారు.

## బస్సు డ్రైవర్ కండెక్టర్లను పరామర్శించిన మిడతల

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నగరంలో ఆదివారం జరిగిన సిటీ బస్సు డ్రైవర్ కండేక్టర్లపై దాడి జరిగిన విషయం తెలిసిందే. దాడి లో గాయపడ్డ సలాం మన్సుర్లు నెల్లూరు నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు మంగళ వారం బీజేపీ నాయకుడు మిడతల రమేష్ నరాల సుబ్బారెడ్డిలు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం మెరుగైందని సలాం మన్సుర్‌లు తెలిపారు.



## సంజీవ రాజు మృతి తీరని లోటు : మేకపాటి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మాజీ మండల ఉపాధ్య క్షులు బడబాగ్ని సంజీవరాజు మృతి బాధాకరమని ఉదయగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం సంజీవరాజుపల్లిలో ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీకి తీరనిలోటన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండ రాజగోపాల్ రెడ్డి ప్రదీప్‌రెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి తిరుపతిరెడ్డి సంజీవ రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ బీపీఎస్‌పై విస్తృతంగా ప్రచారం చేయండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ మంగళవారం స్థానిక అల్లీపురం ప్రాంతంలోని భగవాన్ వెంకయ్య స్వామి లేఔట్ ప్రాంతాన్ని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి సందర్శించారు. లేఅవుట్ పరిధిలోని ప్లాట్ లకు సంబంధించిన అనుమతులను పరిశీలించారు. నూతనంగా నిర్మించిన భవనాలకు టౌన్ ప్లానింగ్ విభాగం అనుమతులను, ఖాళీ స్థలం పన్నులను తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా భవన నిర్మాణాల సమయంలో పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, భవనాలు నిర్మించే సమయంలో అనుమతులను ప్రదర్శించాలని కమిషనర్ స్థానికులకు వివరించారు. అనుమతులు లేని అక్రమ లేఔట్ లలోని ప్లాట్ల యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ పథకాన్ని, ప్రభుత్వం నిర్దేశించిన బీపీఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ స్థానిక ప్రజలకు వివరించారు. ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అర్హులందరూ సద్వినియోగం చేసుకునేలా ప్రచారం కల్పించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్ కుమార్, డీఈ ముజాహిదిన్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన మేకపాటి రాజగోపాల్ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలో ఇటీవల గాయపడిన మాజీ సొసైటీ చైర్మన్ మద్దూరు చిన్ని కృష్ణారెడ్డిని ఆయన స్వగృహంలో కలసి పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడకు చేరుకున్నా స్థానిక నాయకులతో కొంతసేపు మాట్లాడి అనంతరం ఇటీవలే మరణించిన గంగ పట్ల వెంకటయ్య కుటుంబ సభ్యులైన గంగ పట్ల తిరుపతయ్యను పరామర్శించి ధైర్యం నింపారు. అనంతరం రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలలు కాలంలో రాష్ట్రంలో హత్యలు, మానభంగాలు ఇదే పద్ధతిలో నడుస్తున్నాయి తప్ప అభివృద్ధి ఎక్కడ కనబడటం లేదన్నారు. గతంలో ఎక్కడో ఒకచోట గంజాయి పేరు వినపడేదని ఇప్పుడు ప్రతిచోట గంజాయి దొరుకుతుందని దానివల్ల పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు. గంజాయి రవాణా ఆంధ్రప్రదేశ్ నుంచి జరుగుతుందంటే ప్రస్తుతం ఎటువంటి పరిస్థితులు రాష్ట్రంలో నెలకొని ఉన్నాయో అర్థమవుతుంది. కోటి సంతకాల కార్యక్రమం లో భాగంగా 10వ తేదీన ఉదయగిరి వైఎస్ఆర్ విగ్రహం నుండి నెల్లూరు జిల్లా కార్యాలయానికి కోటి సంతకాల సేకరణ బాక్సును పంపించడం జరుగుతుందన్నారు. అక్కడ నుండి అమరావతికి పంపించడం జరుగుతుందన్నారు. ఆయనతోపాటు స్థానిక నాయకులు జెడ్పిటిసి సభ్యులుగణపం బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి, గణపం రమేష్ రెడ్డి, మద్దూరి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి జిల్లా పబ్లిసిటీ విభాగం అధ్యక్షుడు అంకినపల్లి నరసింహారెడ్డి, పల్లాల ప్రసాద్, చీమల హజరత్ రెడ్డి, సూరం వినోద్, తాటి చెట్ల కాలేశా, కలిగిరి మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, గోపిరెడ్డి రమణారెడ్డి, వీరారెడ్డి, కర్నాటి రామిరెడ్డి, హరి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ ఆంధ్ర, స్వచ్ఛ కావలిగా తీర్చిదిద్దడానికి సహకరించాలి

**మున్సిపల్ కమిషనర్**
**జి.శ్రావణ్ కుమార్**



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో మంగళవారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి ఆదేశాల మేరకు కావలి పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ నందు కావలి మున్సిపాలిటీ సానిటరీ, వెల్ఫేర్ సెక్రెటరీ ఒకరోజు వారి వారి నైపుణ్యాలపై శిక్షణా కార్యక్రమాన్ని వారు ఏర్పాటు చేసిన నాలెడ్జ్ పార్ట్నర్ అయిన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారిచే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలక సంఘం నందు ఎంతో కీలకమైనవిగా వీటిని గురించి క్షుణ్ణంగా తెలుసుకొని ఆచరించి అవలంబిస్తే చెత్త నుండి సంపద పొందవచ్చునని వారు చెత్త నుండి సంపద ఏ విధంగా పొందవచ్చునని క్షుణ్ణంగా వివరించారు. ప్రతి ఒక్కరూ నియమ నిబద్ధతతో నేర్చుకోవాలని కోరారు. స్వచ్ఛంద స్వచ్ఛ కావలిగా తీర్చిదిద్దాలంటే అందరూ చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బంది వారు మీ గృహాన్ని దగ్గరికి వచ్చినప్పుడు వారికి తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి ఇవ్వాలని అందరూ బాధ్యతగా ఉంటే స్వచ్ఛ కావలిగా తీర్చిదిద్దొచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘన వ్యర్థాల నిర్వహణ తడి, పొడి, హానికరమైన ప్లాస్టిక్ వ్యర్థాలు, మరియు ఈ వ్యర్థాల నిర్వహణ గురించి ప్రజల్లో విరివిగా అవగాహన కల్పించి వార్డులలో ఏ విధంగా నిర్వహించాలని అంశాలపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహిం చారు. బల్క్ వేస్ట్ జనరేటర్స్ వేస్ట్ ప్రాసెసింగ్ టెక్నాలజీ ఎమ్మెస్ డబ్ల్యూ రూల్స్ 2016 తదితర విషయాలపై ఈ కార్యక్రమంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ నుండి రిసోర్స్ పర్సన్‌గా ఆర్‌రమాదేవి, వై.జయ మాధురి, వి.తిరుపతిరావు పాల్గొన్నారు. పురపాలక ప్రజలు మార్పు రావాలంటే ముందుగా మనలో మన సిబ్బందిలో మార్పు రావాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ సిబ్బంది, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

▸ జిల్లా వైద్యాధికారి ఖాదర్ వలీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత సీజన్లో వచ్చేటటువంటి జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టీబీ అధికారి ఎస్కే ఖాదర్ వలీ అన్నారు. ఆయన మంగళవారం మర్రిపాడు వైద్యశాలను సందర్శించి ఆశాడే కార్యక్రమంలో పాల్గొని వైద్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తుఫాన్లు ప్రభావం వల్ల జ్వరాలు విపరీతంగా వస్తున్నందున ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటుగా నివాసాల చుట్టూ మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలియజేశారు. ఎప్పటికప్పుడు నీటి తొట్టెలను శుభ్రపరచడం, పారిశుద్ధ్యం లోపించ కుండా చర్యలు తీసుకోవడంపై ప్రాధాన్యత వహించాలన్నారు. దీంతో పాటుగా తల్లి బిడ్డ సంక్షేమం గురించి తెలియజేశారు. అనంతరం వైద్యశా లలో ఉండేటటువంటి రికార్డులను పరిసరాలను పరిశీలించారు. కార్యక్ర మంలో వైద్యాధికారి గోపీనాథ్, వైద్య సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

**రోడ్లపై సంచరించే పశువులను**

# ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం

● వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ఆదేశాల మేరకు వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహన్ నేతృత్వంలో వీధుల్లో సంచరించే శునకాలను నియంత్రించే క్రమంలో భాగంగా మంగళ వారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిం చారు. స్థానిక మూలపేట, క్రాంతి నగర్, రాజీవ్ గృహకల్ప, మనుమ సిద్ది నగర్ ప్రాంతాలలో స్పెషల్ డ్రైవ్ ద్వారా 12 వీధి శునకాలను పట్టుకుని స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలోని ఎబిసి సెంటర్‌కు తరలించారు. ఈ సందర్భంగా వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహన్ మాట్లాడుతూ.. రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, వాటి యజమానులు సంరక్షించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ అంత రాయాలకు కారణం అవుతున్న రోడ్లపై తిరిగే పశువులను తప్పనిసరిగా గోశాలలకు తరలిస్తామని డాక్టర్ హెచ్చరించారు.

## కోటి సంతకాల సేకరణకి ప్రజల్లో స్పందన : మేకపాటి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమానికి ప్రజల్లో అనూహ్యస్పందన లభించిందని ఉదయగిరి వైసీపీ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 60వేలకు పైగా కోటి సంతకాల సేకరణ చేపట్టామన్నారు. వాటిని రేపు నెల్లూరుకు తరలించే కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు అనుబంధ సభ్యులు అందరూ ఉదయం 10 గంటలకు ఉదయగిరి కి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడిబయట పిల్లల గురించి పట్టించుకునే వారేరీ !

## ఆత్మకూరులో చెత్తకాగితాలు,ప్లాస్టిక్‌ల సేకరణలో చిన్నారులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** 14సంవత్సరాలలోపు పిల్లలు విద్యాభ్యాసం చేయకుండా బడిబయట ఉండరాదని, బడిమానేసి డ్రాపవుట్లుగా ఉండకూడదని, బాలకార్మికులుగా ఉండరాదని ప్రభుత్వం పదేపదే చెబుతుండడం, అందుకుతగిన పలు కార్యక్రమాలు నిర్వహిస్తుండడం తెల్సిందే కాగా ఇంకా పలువురు చిన్నారులు ఆత్మకూరులో బడిబయట కన్పిస్తున్నారు. ఆత్మకూరులో తరచూ పరిశీలిస్తుంటే సోమశిల రోడ్డుమార్గాన, బైపాస్‌రోడ్డు మార్గాన పదేళ్ళలోపు చిన్నారులు చెత్తకాగితాలు, ఖాళీ వాటర్‌బాటిల్స్, ప్లాస్టిక్ వస్తువులను సేకరిస్తూ కన్పిస్తుంటారు. ఇటీవల ఆత్మకూరు మండలపరిషత్ కార్యాలయంవద్ద మంత్రి కార్యక్రమం జరుగుతుంటే వివిద శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులుండగా అక్కడే నాలుగురు చిన్నారులు ప్లాస్టిక్ వస్తువులు, ఖాళీవాటర్‌బాటిల్సు, చెత్తకాగితాలను సేకరిస్తున్నా పట్టించుకున్న వారే లేరు. వారిని బడికెళ్ళడంలేదా అని ప్రశ్నించినా, ఫోటోలు తీయబూనినా పరుగులెడుతుంటారు. ఏడాది విద్యాసంవత్సరారంభంలో వేసవిసెలవులనంతరం ఉపాధ్యాయులు ప్రత్యేకంగా యత్నించి బడిఈడు చిన్నారులను పాఠశాలల్లో చేర్పించామని చెబుతుండేవారు. కానీ ఉన్నతాధికారులు అధికారికంగా జిల్లాలో 37మండలాల్లో 13604మంది డ్రాపవుట్స్ ఉన్నారని, ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలంలో 155మంది, అనంతసాగరం మండలంలో 126మంది, మర్రిపాడు మండలంలో 148మంది, చేజర్ల మండలంలో 205మంది, సంగం మండలంలో 177మంది, ఏఎస్‌పేట మండలంలో 88మంది (మొత్తం 899మంది) ఉన్నారని అధికారికంగా పేర్కొంటూ తగుచర్యలు తీసుకోవాలని ఆయా మండల స్థాయి అధికారులను ఆదేశించారు. అధికారికంగానే ఇంతమంది ఉన్నారంటే వాస్తవంగా ఇంకా అధికంగా ఉంటారని భావించాల్సి ఉంటుంది. సమాజంలో బడిమానేసిన బడిబయట 14సంవత్సరాలలోపు వారుండకుండేలా, అలాంటి వారిని గుర్తించాలని వారితల్లిదండ్రులతో మాట్లాడి బడికిరప్పించాలని ప్రభుత్వాలు భావిస్తూ ఆమేరకు ఆయా శాఖల అధికారులు ఉపాధ్యాయులకు సూచించడంతోపాటు మళ్ళీబడికి, పోదాంబడికి, బడిబాట, తదితర అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అయినా సంపూర్ణంగా మార్పు కానరావడం లేదు. గత ఏడాది జిల్లాలో బడిలోలేని చిన్నారులు 14633మంది ఉన్నారని, అందులో ఆత్మకూరు మండలానికి సంబంధించి పాఠశాలలవారీగా పిల్లల పేర్లతోసహా 284మంది ఉన్నారంటూ 333పేజీల జాబితాను అన్ని మండలాలకు ఉన్నతాధికారులు పంపారు. అయితే వారంతా బడిమానేసిన బడిబయలటవారు కాదని, ఇతరప్రాంతాలకు వెళ్ళినవారు, ఇతరరాష్ట్రాల్లో చదువుతున్నవారు, వివరాలు తెలియని వారు ఉన్నారని కూడా అందులో నమోదుచేస్తూ వెంటనే సంబంధిత అధికారులు పరిశీలించి నివేదించాలంటూ ఉన్నతాధికారులు ఉత్తర్వులిచ్చారు. ఆమేరకు మండలాల అధికారులు విచారించి నివేదించారని తెలుస్తోంది. దాంతో జిల్లాలో 899మందిగా నిర్ధారించారు. అయితే ఇంకా చెత్తకాగితాలు సేకరిస్తూ అధికారులకు కూడా కన్పిస్తున్నా ఎవరూ అలాంటివారి గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలొస్తున్నాయి. బడిమానేసిన, బడిబయట పల్లిలను బడికి రప్పించేందుకు తగిన విధంగా విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు ప్రయత్నించాల్సి ఉంది. బాలకార్మికులుంటే విద్యా, రెవిన్యూ, పోలీస్ శాఖలు గుర్తించి బాలకార్మికవ్యవస్థ నిరోధక చట్టాలద్వారా కేసులు నమోదుచేసి తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. కానీ ఎక్కడా కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవు. బడిబయట ఉన్నవారిని మాత్రం



తప్పకుండా ఏదో ఒక పాఠశాలకు రప్పించేలా మాత్రం యత్నించాల్సి ఉంది. గతంలో బడిబయట పిల్లలు బడిమానేసిన పిల్లలు, 14సంవత్సరాలలోపు వారిని తప్పకుండా చదివించాల్సిన తప్పనిసరి విధానం అమలుచేస్తూ రెసిడెన్షియన్, నాన్‌రెసిడెన్షియల్ బ్రిడ్జికోర్సు సెంటర్లు కూడా నిర్వహించారు. విరివిగా అందుబాటులో ఉన్న ప్రాధమికోన్నత పాఠశాలలను కూడా ప్రారంభించారు. బడిబయట పిల్లలకోసం నాన్‌రెసిడెన్షియల్ స్పెషల్‌ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నామని, అందుకుగాను నెల్లూరు జిల్లాలో 42కేంద్రాలను ప్రతిపాదించామని 42మంది వాలెంటీర్లను నియమిస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రసమగ్రశిక్షఅభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.సురేష్‌కుమార్ ఈమేరకు ఉత్తర్వులు కూడా ఇచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆత్మకూరు పట్టణం, ఆత్మకూరు మండలంలోని గ్రామాల్లో బడిబయట పిల్లలు, బడిమానేసిన పిల్లలు విషయమై సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. రోడ్లపై చిత్తుకాగితాలు సేకరించేవారు అధికారులకు కన్పించడం లేదా, కాస్తంత నిఘా ఉంచితే కన్పిస్తారంటున్నారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడి సమన్వయం చేసి బడికి రప్పించాలి కదా అనికూడా కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. మరి స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.









# సీజనల్ జ్వరాలపట్ల వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## ఏడిఎంహెచ్ఓ ఖాదర్‌వలీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దిత్వా తుఫాన్ ప్రభావంతో ఇటీవల అధికంగా వర్షాలు కురిసినందున సీజనల్ జ్వరాలు సోకుతున్నాయని, వైద్య, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ షేక్ ఖాదర్‌వలీ సూచించారు. మంగళవారం ఆత్మకూరులోని అర్బన్ పిహెచ్‌సిలో ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలతో ఆశాడే సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిం చారు. ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు పల్స్‌పోలియో కార్యక్రమం జరుగుతుందని, 0-5సంవత్సరాల మద్య చిన్నారులకు పోలియో కేంద్రాల వద్ద పోలియో చుక్కలు వేయాలని ఆయన సూచించారు. ఇక్కడ మొత్తం అర్హులైన 2842 మందికి పోలీయో చుక్కలు వేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, కార్యక్రమాన్ని 100శాతం విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఆత్మకూరులో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, మున్సిపల్ బస్టాండు, ఆర్టీసీ డిపో, జిల్లా హాస్పిటల్, పెల్లూరుపాళెంలో ట్రాన్సిట్‌బూత్‌లను ఏర్పాటు చేస్తామని స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా ఆయనకు వివరించారు. దిత్వా తుఫాన్ సందర్భంగా భారీ వర్షాలు కురిసినందున వైరల్‌జ్వరాలు సోకకుండేలా అందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ఖాదర్‌వలీ కోరారు. ప్రజలంతా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించేలా చూడాలన్నారు. ఫ్రైడేడ్రైడేగా పాటించాల న్నారు. జ్వరాలు సోకిన వారు అర్బన్‌పిహెచ్‌సికి కానీ ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు కానీ తరలించేలా, వైద్యచికిత్సలు పొందేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. క్షయవ్యాధి లక్షణాలున్నా, అనుమానాలున్నా యుపిహెచ్‌సిలో లేదా ప్రభుత్వ జిల్లా హాస్పిటల్‌కు కానీ వైద్యపరిక్షలకు తీసుకెళ్ళాలని, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ అస్మా, ఎంపిహెచ్‌యివో సిద్ధం సుధాకర్, ఎంపిహెచ్‌ఎస్ యు.పార్వతమ్మ, ఎస్‌టివిసి సుధాకర్, జి.రవీంద్రారెడ్డి, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణపై ఎస్ఐ చర్యలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు స్థానిక ఎస్ఐ షేక్ జిలానీ మంగళవారం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన ముమ్మరంగా పర్యటించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌నుండి సత్రం సెంటర్ వరకు రోడ్లపై నిలిపినవాహనాలను, వాహనాల రాకపోకలకు అడ్డంగా ఉన్న వాహనాలను తొలగింపజేశారు. దుకాణాలముందు రోడ్లపై వాహనాలను నిలుపకుండేలా యజమానులు చూడాలని ఆయన సూచించారు. వాహనాలవారు ట్రాఫిక్‌కు అడ్డంగా రోడ్డుకిరువైపాలు వాహాలను నిలుపరాదని, నిలిపితే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# బీఎల్ఓ ఇంటింటి సర్వే నిర్వహించి మ్యాపింగ్ చేయాలి : కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ 117 నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎలక్షన్ సిబ్బందితో కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో సిటీ నియోజకవర్గంలోని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంబంధించి ఓటర్లను మ్యాపింగ్ చేయు ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ అధికారులు, సూపర్వైజర్ల పరిధిలోని పురోగతిపై సూపర్వైజర్ వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి బూత్ లెవల్ అధికారి ఇంటి ఇంటి సర్వే నిర్వహించి మ్యాపింగ్ నిర్వహించాలని, కొంతమంది బూత్ లెవల్ అధికారులు మ్యాపింగ్ పనిని సరిగా నిర్వహిస్తున్నారని, కొంతమంది మ్యాపింగ్ విషయంలో అశ్రద్ధ కనపరుస్తున్నారని సూచించారు. మ్యాపింగ్ బాగా నిర్వహించిన బూత్ లెవెల్ అధికారుల చేత వారు చేసిన విధానాన్ని అందరికీ అర్థమయ్యేలా అవగాహన కల్పించారు. అలాగే తక్కువ శాతం పూర్తి చేసిన బీఎల్‌ఓలను, సూపర్వైజర్‌లు ప్రతిరోజు విధిగా



పర్యవేక్షించాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు, అర్బన్ తహసిల్దార్ షఫీ మాలిక్, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్, సూపరింటెండెంట్ పద్మావతి, సూపర్వైజర్లు, బూత్ లెవెల్ ఆఫీసర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా చేయాలన్నదే ఎమ్మెల్యే కాకర్ల లక్ష్యం

## సర్పంచ్ మంగళ తిరుముల



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం జమ్మలపాలెం రైతు సేవా కేంద్రంలో మంగళవారం లింగరాజు అగ్రహారం గ్రామ రైతులకు కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిన సబ్సిడీ యూరియా పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామం అగ్రికల్చరల్ అసిస్టెంట్ మమత పర్యవేక్షణలో ఈ పంపిణీ నిర్వహించారు. యూరియాతో పాటు, రైతులకు అత్యవసరమైన, ముఖ్యంగా జింక్ లోపం ఉన్న పంటల కోసం ఉపయోగపడే జింక్ కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంగల తిరుమల మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. నియోజకవర్గంలోని ఏ ఒక్క రైతు యూరియా కోసం ఇబ్బంది పడకూడదని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ లక్ష్యమన్నారు. ఈ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని, తమ వ్యవసాయ ఉత్పత్తిని, ఆదాయాన్ని పెంచుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొర్రపాటి రామారావు, గుర్రం సుబ్బారావు, గొట్టిపాటి రామారావు, గొట్టిపాటి రవీంద్రబాబు, గాలి శ్రీనివాసులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దర్శించుకున్న

# రామానంద భారతి స్వామి

## స్వాగతం పలికిన చైర్మెన్ ఇందుపూరు అచ్యుత్ శంకరరెడ్డి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానంలో కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి చైర్మెన్ ఇందుపూరు అచ్యుత్ శంకరరెడ్డి, పాలక మండలి సభ్యుల పర్యవేక్షణలో స్వామివారిని అమ్మవారిని రామానంద భారతి స్వామి (శ్రీ సౌభాగ్య భువనేశ్వరి పీఠం, విశాఖపట్నం), వారి శిష్య బృందం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ముఖ్య అర్చకులు భాస్కరాచార్యులు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయ చరిత్రను వివరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ



కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకటప్పలాచార్యులు వేంకట కృష్ణమాచార్యులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో విద్యార్థినులకు

# భద్రత కల్పించరా..!

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఆధ్యాత్మికనగరంలో అరాచకాలు స్పృతిమించాయని, నగరంలో విద్యార్థినులకు భద్రత లేకుండాపోయిందని వైఎస్సార్సీపీ ఎస్వీయూ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ సంస్కృత వర్సిటీలో జరిగిన ఘటన మరువక ముందే ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల్లో చదువుతన్న మైనర్ బాలికపై ర్యాపిడో ఆటోడ్రైవర్ అత్యాచారానికి పాల్పడటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు సర్కార్ పాలనలో విద్యా ర్థినులకు కనీసం భద్రత ఇవ్వలేకపోవడం దారుణమన్నారు. ర్యాపిడో ఆటోడ్రైవర్ సాయికుమార్‌పై ఫోక్సో కేసునమోదు చేయడంతో పాటు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మైనర్ బాలికను మభ్యపెట్టి అరాచకానికి దిగిన డ్రైవర్ లాంటి మానవ మృగాలు ఎంతో మంది తిరుపతిలో ఉన్నారని వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

# గూడూరును జిల్లాగా ఏర్పాటు చేయాలి

**గూడూరు, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ ప్రజాభిష్టం మేరకు గూడూరును జిల్లాగా ప్రకటించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం బిజెపిఆధ్వర్యంలో గూడూరు ఆర్టీఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన అనంతరం ఏఓ శిరీషకు గూడూరును జిల్లాకేంద్రంగా చేయడం లేదా గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలని వినతి పత్రాన్ని అందజేశారు. పనబాక కోటేశ్వర రావు, గిరిధర రెడ్డిలు మాట్లాడుతూ 2022లో గత వైసీపీ ప్రభుత్వంలో గూడూరు నియోజక వర్గ ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా అస్తవ్యస్తంగా గూడూరును తిరుపతి జిల్లాలో కలిపారని దీని వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. గూడూరు నియోజకవర్గం లో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబునాయుడు జన్మదినాన్ని పురస్కరించు కొని మహిళల ముఖాముఖిలో గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతానని హామీఇచ్చారన్నా రు. కూటమి ప్రభుత్వంలో భాగ స్వామ్యంగా ఉన్న మేము ప్రజల పక్షానే గూడూరును జిల్లా కేంద్రం చేయాలని కానిపక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలన్నారు. ఈ కార్యక్రమంలో నియో జకవర్గ సీనియర్‌నాయకులు కోటారెడ్డి, గూడూరుఅర్బన్ మండలబిజెపి అధ్యక్షులు కే.దయాకర్, జిల్లాకార్యవర్గ సభ్యులు బాలకృష్ణనాయుడు, ప్రధాన కార్యదర్శులు బాలకృష్ణ గౌడ్, రవీంద్ర, కోశాధికారి నిరంజన్, ఓబీసీ మూర్చ నాయకులు సురేష్, నాయకులు శివకుమార్, ఎస్సీ నాయకులు మధుసూదన్ పాల్గొన్నారు.

# కళాశాలకు పూర్వ విద్యార్థి దాతృత్వం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని ఏఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మంగళవారం అదే కళాశాల (1992–94 బ్యాచ్) పూర్వ విద్యార్థి ఆమెరికాలో స్థిరపడిన జి.కొండారెడ్డి విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి రూ.35000 విలువ చేసే రెండు ఆల్కలైన్ ఆర్‌ఓ వాటర్ మిషన్స్ ను కళాశాల ప్రిన్సిపాల్ ఉసర్తి శ్రీనివాసరావుకు అందించారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ మిషన్స్ ఇచ్చిన కొండారెడ్డి కికాలేజీ తరుపున ప్రిన్సిపాల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సుదీర్ఘకాలంగా వున్న త్రాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయడం విద్యార్థులకు శుభ పరిణామం అన్నారు. ఈ కళాశాల్లో చదువుకుని ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయిలలో ఉన్నారని అన్నారు. వాళ్ళు మరచి పోకుండా చదువుకున్న విద్యాసంస్థలకు సహాయం చెయ్యడం అభినందనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కొండారెడ్డి క్లాస్మేట్స్ అర్షద్, తాహేర్, గౌస్ బాష, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వందరోజుల ప్రణాళిక కార్యక్రమం

# సమర్థవంతంగా నిర్వహించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని నిర్వహిస్తున్న వందరోజుల (రెమిడీయల్ తరగతులు) ప్రణాళిక ప్రత్యేక తరగతులను ఉపాధ్యాయులు సమర్థవంతంగా నిర్వహించాలని ఎంఈఓ–1 టీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆయన మంగళవారం పట్నంలోని బీసీ కాలనీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన ఫిజికల్ సైన్స్ విషయంలో విద్యార్థుల సామర్థ్యాలు పరిశీ అంచారు.అనంతరం మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులు బాగా చదువుకొని నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలు వారి తరగతి స్థాయికి తగ్గట్టుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం షేక్ నూర్జహాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డీఎం

**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు పరిసర ప్రాంత ప్రజలకు, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించుటకు బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుండి 13 గంటల వరకు డయిల్ యూవర్ డీఎం కార్యక్రమాని నిర్వహి స్తున్నామని రాపూరు ఆర్టీసీ డీపో మేనేజర్ అనిల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాపూరు ప్రాంత ప్రజలు, ప్రయాణికులు డయల్ యువర్ డిఎం కార్యక్రమాల్లో పాల్గొని ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించుటకు అవసరమైన సూచనలు, సలహాలుతోపాటుగా రాపూర్ ఆర్టీసీ డిపో సిబ్బంది నుండిగాని, సర్వీస్ కార్యక్రమాల గాని ఎటువంటి సమస్యలు ఇబ్బందికరమైన పరిస్థితులు ఉంటే డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రజలు ప్రయాణికులు నిర్భయంగా తమ దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోగలరని డిపో మేనేజర్ అనిల్ కుమార్ ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించి డయల్ చేయవలసిన 99592 25651అనే ఫోన్ నెంబర్ కు కాల్ చేసి పై కార్యక్రమంలో పాల్గొనవచ్చని మేనేజర్ అనీల్ విజ్ఞప్తి చేశారు.

# చిలుకోటి వరదయ్యను కలిసిన సోమిరెడ్డి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బీజేపీ సీనియర్ నాయకులు చిలుకోటి వరదయ్యతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నెల్లూరులోని లోటస్ హాస్పిటల్‌లో మర్యాదపూర్వకంగా భేటీ అవ్వడం జరిగింది. అనంతరం బీజేపీ జిల్లా ఆధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, పి.సురేంద్రరెడ్డి తదితరులతో కలిసి వరదయ్య యోగక్షేమాల కనుక్కోవడం జరిగింది. అప్పట్లో వరదయ్య తదితర పెద్దలతో కలిసి సారా వ్యతిరేక ఉద్యమంతో పాటు అనేక ప్రజా ఉద్యమాల జ్ఞాపకాలను సోమిరెడ్డి గుర్తు చేసుకోవడం జరిగింది.

# సఖి సురక్ష మెడికల్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోండి

## కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ పరిధిలోని కపాడిపాలెం అర్బన్ హెల్త్ సెంటర్‌లో మంగళవారం సఖి సురక్ష స్క్రీనింగ్ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమీషనర్ వైఓ నందన్, పీడీ బి.లీలా రాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళల ఆరోగ్యం బాగుండాలన్న ఉద్దేశ్యంతో థైరాయిడ్, షుగర్, విటమిన్ లోపం, సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, ఎనీమియా, ప్రోటీన్ లోపం, మెంటల్ ఇల్ నేస్ కౌన్సిలింగ్ వంటి 16 రకాల టెస్ట్‌లు చేస్తున్నారని తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 8 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో నిర్వహించుకున్న మెడికల్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ తెలియచేశారు. క్యాంప్‌లో టెస్టులను పూర్తి ఉచితముగా చేస్తారని, పొడుపు సంఘాలలోని మహిళలు, ప్రజలు వైయస్ఆర్ నగర్, కిసాన్ నగర్, పడారుపల్లి, కపాడిపాలెం, చంద్రమౌళి నగర్, రామచంద్రాపురం, చింతారెడ్డిపాలెం, రాజా గారి వీధి అర్బన్ హెల్త్ సెంటర్లలో 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహించే మెడికల్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోమని తెలియచేశారు. 49వ డివిజన్ మహిళా క్లస్టర్ ఇన్‌చార్జ్ కె.రేవతి మాట్లాడుతూ.. మెప్మా ద్వారా నిర్వహిస్తున్న సఖి సురక్ష స్క్రీనింగ్ టెస్ట్‌లను ప్రతి మహిళ చేయించుకోవాలని, మహిళలకు మంచి ఆరోగ్యం ఉండాలన్న సంకల్పంతో సుమారుగా 10వేల రూపాయల విలువ చేసే పరీక్షలు చేస్తున్నారని, అందరూ ఉపయోగించుకోవాలని చెప్పారు. 5లక్షల ఆరోగ్య బీమా విలువ గల ఆయుష్మాన్ భారత్ కార్డ్ ఇస్తారని, దీని ద్వారా నెట్వర్క్ హాస్పిటల్ లలో అడ్మిట్ అయ్యి చూపించుకోవచ్చని తెలిపారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా, బి.లీలా రాణి క్యాంప్‌ను సందర్శించి పేషంట్‌లతో మాట్లాడారు. ఆధార్ కీ లింక్ అయిన ఫోన్, పొదుపు గ్రూపు ఐడి కార్డును తెచ్చుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆఫీసర్ డా జిజియా, మెడికల్ ఆఫీసర్లు, మెప్మా సీఎంఎం కవిత, సిఓలు భవాని, హనుమయి, ఆర్‌పిలు పాల్గొన్నారు.

# 17 డివిజన్‌లో 4కోట్లలతో అభివృద్ధి పనులు

## టీడీపీ నాయకులు కోటంరెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్ నందు శ్రీసాయి బాలాజీ లేఅవుట్, నిర్మల లేఅవుట్ స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకు నేందుకు మున్సిపల్, ఎలక్ట్రికల్ అధికారులతో కలసి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏడాదిలోనే 17వ డివిజన్‌లో 4 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశాం అని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఎల్లవేళలా మీ ఆశీస్సులు ఉండాలని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఏఈ ఫాజిల్, జీజీహెచ్ అభివృధి కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, 17వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు ఊటుకూరు దత్తాత్రేయ, 12వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు ఇంగిలాల అబ్రహం, చింతారెడ్డిపాలెం పీఏసీఎస్ సొసైటీ అధ్యక్షుడు చింతా ప్రభాకర్ రెడ్డి, మెంబర్ మస్తానయ్య, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంచాల విజయ్ భాస్కర్, టీడీపీ నాయకులు పట్రాంగి అజయ్, ఉప్పల వెంకటేశ్వర్లు, ఉయ్యాల రవీంద్ర, ఉయ్యాల మస్తానయ్య, రవి రెడ్డి, గౌస్, తుళ్లూరు మల్లి, సుబ్రహ్మణ్యం, మల్లిపెద్ది సుధాకర్, మాలకి, వాళ్ళం విజయ్, బాబు, చాన్ బాషా, పవన్ కుమార్, రబ్బానీ రోస్థర్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి అమ్మవారి కాత్యాయని వ్రతం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలో వేంచేసి యున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారి దేవస్థానం నందు మంగళ వారం శ్రీ అమ్మవారికి అనివెట్టి మండపం నందు ప్రత్యేకంగా ప్రత్యేకపూల అలంకారం చేసి కాత్యాయని వ్రతం చేయుట జరిగింది. ఈ వ్రతం వలన వధూ వరులకు జాతక రీత్యా కుజదోషం, కాల సర్పదోషాలు అన్నియు తొలగిపోయి ఉత్తమమైన వివాహం జరగును అని అర్చకులు తెలిపారు. స్త్రీలు సౌభాగ్యము కొరకు, ఆయు రారోగ్యాల కొరకు, అన్యోన్య దాంపత్యం కొరకు కాత్యాయని వ్రతమును చేయవచ్చును అని తెలిపారు. ఈ వ్రతాన్ని ఆచరించిన యెడల ఉత్తమమైన ఫలితములు లభించును ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవార్ల తీర్థప్రసాదాలు స్వీకరించుట జరిగింది. పై కార్యక్రమాలన్నీ ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి పర్యవేక్షణలో జరిగాయి.

## ఇరుమడిలతో అయ్యప్పల శబరిమలై యాత్ర



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణానికి చెందిన పలువురు అయ్యప్పదీక్షలో ఉన్న స్వాములు ఇరుముడులతొ శబరిమలైయాత్రకు మంగళవారం బయలుదేరి వెళ్ళారు.వారంతా స్తానిక శ్రీదేవి, భూదేవిసమేత అలఘునాథస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలుచేసి ఇరుముడులను కట్టుకొని యాత్రకు బయలదేరారు. అయ్యప్పదీక్షలో ఉన్న స్వాములు కేతామస్తాన్‌రెడ్డి, కాపా వెంకటసుబ్బయ్య, లక్కు శ్రీను, లక్కు మోక్షిత, జనార్ధన్‌రెడ్డి, కంచి విజిల్‌రెడ్డి స్వాములు స్థానిక స్వామి ఆశీర్వాదాలు పొందారు. వారిని స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి ఆశీర్వదించి సాగనంపారు. ఈ కార్యక్రమంలో కేతా రవీంద్రారెడ్డి, దాసరి మధుసూధన్‌రావు, మనోహర్, వెంకటేశ్వర్లునాయుడు, మలినేని కొండయ్య, విజయభాస్కర్‌రెడ్డి, సుబ్బరాజు, ఇంజనీర్ కృష్ణయ్య, సాయిబాబా, జమ్మల సుబ్బారెడ్డి, బి.వెంకటేష్, మన్న వెంకటేశ్వర్లురెడ్డి, తదితరులు పాల్గొన్నారు. స్వాముల యాత్ర సజావుగా విజయవంతంగా సాగాలని, అయ్యప్పస్వామి అనుగ్రహం పొందాలని వారంతా ఆకాంక్షించారు.

## నీటిసమస్య తీరుస్తున్న సర్పంచ్ మల్లీశ్వరి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల పరిధిలోని శంఖవరం పంచాయతీలో ఉన్న వెంకటాద్రిపురం గ్రామంలో బోరు చెడిపోయి ప్రజలు త్రాగు నీటితోఅవస్థల పడుతున్న విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ బి.మల్లేశ్వరి భర్త బి.ఓబులరెడ్డి సమాచారం తెలుసుకొని పంచాయతీ నిధులతో నూతన మోటార్ ఏర్పాటు చేశారు. పంచాయతీలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకుని వస్తే సమస్యలు పరిష్కరిస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, లేట్ జయన్న, ఆనందు, భూమిరెడ్డి భక్తవత్సలా రెడ్డి, భోగిరెడ్డి ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు అడ్డగా..

## సాలిపేట సెంటర్ ఆర్ అండ్ బి రోడ్లు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని సాలిపేట సెంటర్ వద్ద ప్రధాన రహదారిలు, కాలవ తూములు పూర్తిగా శిధిల స్థితికి చేరుకుంది. రోడ్డు పొడవునా తూములు, గుంతలు పెచ్చరిల్లి ఉండటంతో రోజూ ప్రమాదాలు జరగని రోజు లేదు. కానీ ఈ పరిస్థితిని ఆర్ అండ్ బి అధికారులు చూసి చూడకుండా చేతులు దులుపుకోవడం. స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం రేపుతోంది. మూడు సంవత్సరాలుగా రోడ్డు దెబ్బతిన్నా, అధికారుల వైఖరి మాత్రం 'నిమ్మకు. నీరెక్కినట్లుగా' ఉందని ప్రజలు మండిపడుతున్నారు. స్కూల్ బస్సులు, విద్యార్థులు, ద్విచక్రవాహన దారులు, వృద్ధులు, చిన్నపిల్లలు, ఎవరు వెళ్లాలన్నా.. ప్రమాదమే అన్న స్థితి నెలకొంది. రోడ్డు దుస్థితి కారణంగా ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోననే భయంతో ప్రజలు ప్రయాణం చేస్తున్నారు. స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఇకనైనా అధికారులు మేలుకొని రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## పొదలకూరు సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ : ఐజి




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని మంగళవారం గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత పోలీసు గౌరవ వందనం స్వీకరించిన ఆయన సర్కిల్ కార్యాలయంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొదలకూరు సర్కిల్ కార్యాలయం పీస్‌ఫుల్‌గా ఉందని, శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలోని రైతులు వరి, నిమ్మ సాగు చేస్తున్నారని ఈ ప్రాంతం ఎంతగానో సామరస్యంగా ఉందని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట నెల్లూరు జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల, నెల్లూరు రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు, పొదలకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏ.శివరామకృష్ణారెడ్డి, పొదలకూరు ఎస్ఐ మహమ్మద్ హనీఫ్ తదితరులు ఉన్నారు.